- కేంద్రమంత్రి కుమారస్వామికి అస్వస్థత
- నేతాజీ అస్తికలను భారత్‌కు రప్పించండి
- గర్భ ధారణ ప్రభుత్వ ఉద్యోగానికి అనర్హత కాదు
- ఇంగ్లిష్ ముసుగులో మద్యంషాపునకు దారి
- ప్రశాంత్ కిశోర్ కొత్త పార్టీ.. జన్‌సురాజ్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 29.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+4 Pages: 10+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 54 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

సోమవారం, సూర్యోదయం: 5-54, సూర్యాస్తమయం: 6-50. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: నవమి సాయంత్రం 5-57 వరకు. నక్షత్రం: భరణి ఉదయం 10-56 వరకు, తదుపరి కృత్తిక. వర్జ్యం: రాత్రి 10-40 నుంచి రాత్రి 12-14 వరకు. రాహుకాలం: ఉదయం 7-32 నుంచి ఉదయం 9-09 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-48 నుంచి పగలు 1-39 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-23 నుంచి సాయంత్రం 4-14 వరకు. అమృతకాలం: ఉదయం 6-17 నుంచి ఉదయం 7-50 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## మధ్య మానేరుకు కాళేశ్వర జలహారం..



కాళేశ్వరం పంప్‌హౌజ్‌ల నుంచి నీటిని ఎత్తిపోయడంతో మధ్య మానేరుకు చేరుతున్న గోదావరి జలాలు

అబద్ధాలు ఆవిరయ్యాయి. కుట్రలు కొట్టుకుపోయాయి. కుర్చీ ఎక్కింది మొదలు కాళేశ్వరాన్ని టార్గెట్ చేసి, దానిని ఎందుకూ పనికిరానిదిగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది కాంగ్రెస్.

*అయితేనేం, లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకుని గంభీరంగా నిలిచిన తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం నీళ్లు ఇప్పుడు కట్టలు తెంచుకుని వెల్లువై కాల్వల్లో ప్రవహిస్తున్నాయి.*

కాళేశ్వరంతో లక్ష కోట్లు వృథా అయ్యాయంటూ ఇన్నాళ్లూ చెబుతూ వచ్చిన ప్రభుత్వానికి చివరికి అదే దిక్కైంది. కాళేశ్వరం సిస్టంను వాడుకుంటామని స్వయంగా సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రెండోసారి ప్రకటించడం ప్రాజెక్టు సాధించిన మరో విజయం.


## కాళేశ్వరం సిస్టమ్‌ను వాడుకుంటం



- బరాజ్‌లు మినహా కాళేశ్వరం మొత్తాన్ని వినియోగిస్తం
- అన్ని ప్రాజెక్టుల పూర్తి ఆయకట్టుకు నీళ్లిస్తం
- మంత్రులపై కేటీఆర్ నిందారోపణలు సరికాదు
- ఆధారాలు ఉంటే విచారణ కమిషన్‌కు ఇవ్వాలి
- ఇరిగేషన్‌పై సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

> 5

## 'మను' చరిత్ర



**పారిస్ ఒలింపిక్స్ షూటింగ్‌లో భాకర్‌కు కాంస్యం**

**తొలి భారత మహిళా షూటర్‌గా అరుదైన రికార్డు**

**10మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో పతక బోణీ**

ప్రతిష్ఠాత్మక పారిస్ ఒలింపిక్స్‌లో భారత యువ షూటర్ మను భాకర్ కొత్త చరిత్ర లిఖించింది. సుదీర్ఘ ఒలింపిక్స్ చరిత్రలో ఇన్నాళ్లుగా ఊరిస్తూ వచ్చిన పతకాన్ని ఎట్టకేలకు ఒడిసిపట్టుకున్నది. మహిళల 10మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో మను కాంస్య పతకంతో తళుక్కున మెరిసింది.

*విశ్వక్రీడల్లో పతకం గెలిచిన తొలి భారత మహిళా షూటర్‌గా భాకర్ అరుదైన ఘనతను తన పేరిట లిఖించుకున్నది. టోక్యో(2020) ఒలింపిక్స్ చేదు గుర్తులను చెరిపివేస్తూ అద్భుత ప్రదర్శనతో ఈ హర్యానా యువ షూటర్..పారిస్ ఒలింపిక్స్‌లో దేశానికి తొలి పతకాన్ని అందించింది.*

> 10

ఫ్రాన్స్ గడ్డపై మువ్వన్నెల పతాకాన్ని రెపరెపలాడించి ప్రముఖుల ప్రశంసల జల్లులో తడిసిముద్దయ్యింది. కొరియా షూటర్లతో ఆఖరి వరకు నువ్వానేనా అన్నట్టు సాగిన పతక పోరులో ఎక్కడా తడబడని భాకర్ పుష్కర కాలం తర్వాత ఒలింపిక్స్‌లో భారత్‌కు పతక కరువును తీర్చింది. వేర్వేరు విభాగాల్లో రమితా జిందాల్, అర్జున్ బబుతా ఫైనల్స్‌కు చేరి పతక పోరులో నిలిచారు.

# రుణమాఫీ గందరగోళం

**మెజార్టీ రైతులకు సర్కారు మొండి చేయి**

**అర్హత ఉన్నా మాఫీ కాలేదంటున్న రైతులు**

**ఎక్కడికక్కడ ఏఈవోలు, బ్యాంకర్ల నిలదీత**

**70 లక్షల మంది రైతులకు రుణ ఖాతాలు ఉన్నాయన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రుణమాఫీ అమలు మాత్రం 32 లక్షలమందికే**

**మొదట 39 వేల కోట్లు అవసరమన్న సీఎం**

**తాజాగా రూ.31 వేల కోట్లకు తగ్గించిన వైనం**

**బడ్జెట్లో మాత్రం 26 వేల కోట్లే కేటాయింపు**

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పంట రుణమాఫీ గందరగోళంగా మారింది. అర్హత ఉన్న రైతులు కూడా రుణమాఫీకి నోచుకోవటం లేదు. అడ్డగోలు నిబంధనలతో కోతలు పెడుతూ మెజారిటీ రైతులకు ప్రభుత్వం మొండిచేయి చూపిస్తున్నది. దీంతో ప్రభుత్వ తీరుపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు రుణమాఫీ ఎందుకు కాలేదు? అంటూ ప్రశ్నిస్తున్నారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రుణమాఫీ ఎందుకు కాలేదో చెప్పాలంటూ ఏఈవోలు, > 2వ పేజీలో



**డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలివ్వాలని సీఎంకు మహిళల నిరసన**

*తమకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలు ఇవ్వకపోవడంపై ముఖ్యమంత్రి సభలో మహిళలు నిరసన తెలిపారు. ఆదివారం సాయంత్రం కల్వకుర్తిలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ ప్రసంగిస్తుండగానే డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కల్వకుర్తి పట్టణానికి చెందిన మహిళలు సీఎం సభలో నిరసన తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రసంగం ప్రారంభం కాగానే డిమాండ్లతో కూడిన పేపర్లను ప్రదర్శించారు. దీంతో పోలీసులు వచ్చి మహిళల చేతుల్లోంచి కాగితాలను గుంజుకున్నారు. కాంగ్రెస్ నేతలు నచ్చజెప్పడంతో మహిళలు శాంతించారు.*

## మాఫీకి మరో వాయిదా?

- ఆగస్టు నెలలో రుణమాఫీ పూర్తిచేస్తా: సీఎం
- కల్వకుర్తిలో రెండుసార్లు నొక్కిచెప్పిన రేవంత్
- 2వ తేదీ నుంచి 14 వరకు విదేశీ పర్యటనకు వెళ్లి వచ్చాక మాఫీ పూర్తిచేస్తానని హామీ
- అంటే పంద్రాగస్టులోపు పూర్తికానట్టేనా?
- రైతుల్లో వ్యక్తమవుతున్న అనుమానాలు

*'నేను ఆగస్టు 2వ తారీఖు నుంచి 14 వరకు విదేశాలకు వెళ్తున్న. తిరిగి వచ్చిన వెంటనే ఆగస్టులోగా రైతులకు రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తా'*

*- కల్వకుర్తి సభలో సీఎం రేవంత్*

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ) /నాగర్‌కర్నూల్ : రైతు రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చెప్తున్న మాటలు అన్నదాతలను గందరగోళానికి గురిచేస్తున్నాయి. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలతో గడువులోపు రుణమాఫీ పూర్తవుతుందా? అనే సందేహాలు నెలకొన్నాయి. 'నెలాఖరులోపు లక్షన్నర వరకు మాఫీ చేస్తం. ఆగస్టులోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తం. నేను విదేశాలకు వెళ్లి వచ్చిన వెంటనే రుణమాఫీ పూర్తిచేస్తం' అని > 5వ పేజీలో

## అప్పులబాధతో కౌలు రైతు ఆత్మహత్య



**భద్రాద్రి జిల్లా మోరంపల్లిలో ఘటన** > 6

## రైతుల పేరిట షుగర్ ఫ్యాక్టరీ రుణాలు

వందల మందిని మోసగించిన మాగి ఫ్యాక్టరీ

రుణమాఫీ మెసేజ్‌లు చూసి అవాక్కయిన అన్నదాతలు

> 2



## నిఖత్ తొలిపంచ్



**పారిస్ ఒలింపింక్స్‌లో తిరుగులేని తొలి అడుగు**

**జర్మనీ బాక్సర్‌పై 5-0తో ఘన విజయం**

**ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించిన జరీన్**

**మహిళల టేబుల్ టెన్నిస్‌లో శ్రీజ సత్తా**


> 10



## సీయూఈటీ-యూజీ ఫలితాలు విడుదల

**ఎట్టకేలకు విడుదల చేసిన ఎన్టీఏ**

> 7



## మరో రెండ్రోజులు వానలు

**హైదరాబాద్ వాతావరణ శాఖ**

**భద్రాద్రిలో వరద తగ్గుముఖం**

**కృష్ణమ్మ ఉగ్రరూపం**

> 5

# మారిన మాట.. కాసుల వేట

- ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి
- ప్రతిపక్షంలో 'నో'.. ప్రభుత్వంలో 'ఎస్'
- నాడు ఉచితమని ఆర్భాటపు ప్రకటనలు
- నేడు వేలల్లో వసూలుకు రంగం సిద్ధం
- ఖజానా నింపే పనిలో ప్రభుత్వం బిజీ
- రాష్ట్ర ప్రజలపై రూ. వేల కోట్ల భారం !



హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం కాసుల వేటలో పడింది. ఎన్నికలకు ముందు అడ్డగోలు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక ఒక్కో అంశంపై నాలుక మడతెట్టేసింది. తాజాగా లే అవుట్ క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) విషయంలోనూ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తున్నది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని కాంగ్రెస్ కీలక నేతలు చేసిన యాగీ అంతా ఇంతాకాదు. అడ్డగోలు ప్రకటనలు ఇచ్చి.. నానా గగ్గోలు పెట్టారు. వచ్చేది తామేనని.., ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని ప్రకటనలిచ్చారు. పేద ప్రజల రక్తం తాగుతున్నారని ఆనాటి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. న్యాయపోరాటానికి సిద్ధమని సవాళ్లు విసిరారు. అలా మాటలు చెప్పి గుండెలు బాదుకున్న నేతలందరూ నేడు ప్రభుత్వంలో కీలకంగా ఉన్నారు. ఇప్పుడేమో నాటి మాటలను > 3వ పేజీలో

***ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తాం. ప్రజలెవరూ ఎల్ఆర్ఎస్ కట్టొద్దు:*** పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి (అక్టోబరు 10, 2020)

***వచ్చేది మా ప్రభుత్వమే.. అప్పుడు ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తాం:*** సీఎల్పీ నేతగా మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ప్రస్తుత పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సాక్షిగా వ్యాఖ్యలు (అక్టోబరు 6, 2020)

***ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా న్యాయం పోరాటం చేస్తాం*** ఆనాటి ఎంపీ, ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గాంధీభవన్‌లో ప్రకటన. (అక్టోబరు 6, 2020)



## కాంగ్రెస్ అంటేనే వంచన

- ఎల్ఆర్ఎస్‌పై మాటతప్పినందుకు క్షమాపణ చెప్పాలి
- రుసుము లేకుండానే ఎల్ఆర్ఎస్ అమలుచేయాలి
- ప్రభుత్వానికి మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి రుసుము వసూలు చేయకుండా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని, లేదంటే ప్రజలకు క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టీ హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామన్న > 3వ పేజీలో



## మోసాలతో అధికారం అబద్ధాలతో పాలన

- ఉదయ్ పథకం, ఎఫ్ఆర్‌బీఎంకు సీఎం లింకు
- రేవంత్‌లాంటి నీచమైన సీఎం దేశంలో లేరు
- తప్పుడు వార్తలపై సంస్థలు వైఖరి మార్చుకోవాలి
- రేవంత్‌రెడ్డీ.. కరెంట్ మీటర్లపై చర్చకు సిద్ధమా?
- విద్యుత్తు శాఖ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సవాల్

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధానికి పర్యాయపదమని విద్యుత్తుశాఖ మాజీ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జీ జగదీశ్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మోసాలు, అబద్ధాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అదే అబద్ధాలతో పరిపాలన సాగిస్తున్నదని విమర్శించారు. శనివారం అసెంబ్లీలో ఉదయ్ పథకానికి చెందిన పేపర్‌లో 'వ్యవసాయ వినియోగదారులు మినహా' అనే వాక్యాన్ని చదవకుండానే సభను, రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించారని ధ్వజమెత్తారు. ఉదయ్ పథకానికి, కేంద్ర ఎఫ్ఆర్‌బీఎం రుణ ప్రతిపాదనలకు > 3వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| | 94 | 168 |
| ₹ 62 | Retail Live Bird kg | Skin Less kg |
| | 116 | 191 |

Conditions Apply.

Issued in the interest of consumers


## కోచింగ్ సెంటర్‌లో జలసమాధి

**ఢిల్లీలోని రావూస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ బేస్‌మెంట్‌లోకి భారీగా వరద నీరు**

**మంచిర్యాల జిల్లాకు చెందిన తాన్యా సహా ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతి**

**సెల్లార్ లైబ్రరీలో ఉండగా ప్రమాదం.. ప్రాణాలతో బయటపడిన 15 మంది**

**కోచింగ్ సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యంపై విద్యార్థుల ఆగ్రహం**

**సంస్థ యజమాని, కోఆర్డినేటర్ అరెస్ట్.. మెజిస్టీరియల్ విచారణకు ఆదేశం**

> 7



*సివిల్ సర్వీసులకు ఎంపిక కావాలనే ఉన్నత లక్ష్యంతో ఢిల్లీలో అడుగుపెట్టిన ముగ్గురు వరదలకు బలయ్యారు. లైబ్రరీలో చదువుకుంటూనే ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీలోని రావూస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ బేస్‌మెంట్‌లోకి వరదనీరు ముంచెత్తడంతో ఇద్దరు యువతులు, ఒక యువకుడు నీటిలో మునిగి మృత్యువాత పడ్డారు. మృతుల్లో తెలంగాణలోని మంచిర్యాల జిల్లాకు చెందిన తాన్యా సోని కూడా ఉన్నారు. ఈ ఘటనపై ఢిల్లీలో సివిల్స్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు భగ్గుమన్నారు. కోచింగ్ సెంటర్ ముందు ఆందోళన చేపట్టారు.*

## 1 నుంచి 'క్యాట్' రిజిస్ట్రేషన్లు

**సెప్టెంబర్ 13 వరకు ఆన్‌లైన్‌లో.. నవంబర్ 24న పరీక్ష**

> 3